# ఎవరది?

"శ్యో! తలుపుతియ్యి! శీ!"

"వస్తున్నానండీ!"

"ఇప్పుడే మీ కోసం ఎవరో వచ్చివెళ్ళారండి"

"పేరడగలేక పోయావా?"

"అడిగాను. 'అవసరం లేదమ్మా. మళ్ళీ వస్తాను' అని చెప్పి వెళ్ళిపోయారు."

"పోనీ ఏపనిమీదో అడగలేక పోయావా?"

"ఈ ఊళ్ళో వాడిలాగే వున్నారు."

"ఎలా వుంటాడు?"

"ఎఱ్ఱగా, లావుగా, లాల్చీ వేసి, పొట్టిగా వున్నారు."

"చంపేశావు. మా మేనేజరన్నమాట! ఆ! జ్ఞాపకం వచ్చింది. ఇవాళ ఆదివారం. సినిమా ప్రోగ్రాం వేసికొందామన్నాము. ఏమనుకొంటాడో ఏమిటో?"

"ఏమనుకొంటాడండీ, మీరు మరీను."

"సరిపోయింది. మన వుద్యోగమంతా వాడి చేతిలో వుంది."

"పోనీ ఈ విషయం నాతో చెప్పినా ఈ గొడవ ఉండకపోను"

"ఏమని పిలవాలేమిటి?"

"బయటనుంచి "ఆనందరావ్" అని రెండుసార్లు కేక వేశాడు. నేను లేడని చెప్పా. వెళ్ళిపోతుంటే పేరడిగాను."

"మా కొచ్చుమని చెప్పటం, మర్యాద చేయటం, ఏం లేదన్నమాట?"

"అయ్యో! మీకేమండీ! మీ ఫ్రెండ్సెవరైనా వస్తే లోపల్నుంచే సమాధానం చెప్తున్నారా?"

"మంచిపని చేశావు! 'ఇంత అహంకారమా' అనుకుంటాడో, ఏమో, గోల రేపోగా మా ఈ వెడుతున్నాను ఆఫీసుకి."

"అయితే ఒకమాటు అలా వెళ్ళిరండి! ఇటు బస్ స్టాపులోనే వెళ్ళటున్నారు?"

"ఇంటికి వెళ్ళిపోయాడేమో! కర్మచేటు!"

"అయినా, అంత మరియాద వేమిటండీ?"

"ఏం చెయ్యను. అలా బజారు నించి వచ్చితే మళ్ళీ కంగారుపడతానని నీతో చెప్పి పోదామనివచ్చా."

"అయితే త్వరగా వెళ్ళిరండి! సినిమా హాలుదగ్గర మీ కోసం ఎదురుచూస్తుంటారేమో?"

"అయితే తలుపేసుకో. ఆయన కనపడక పోతే ఇప్పుడే వస్తాను. లేకపోతే సినిమా చూసి పదిగంటలకి వస్తాను."

* * *

"ఆనందరావ్...ఆనందరావ్"

....................

"ఇప్పుడే మీ కోసం వెళ్ళారండి. వచ్చేస్తారు కూర్చోండి."

"ఫరవాలేదులే అమ్మా! పెద్ద రాచ కార్యం ఏమీ లేదులే."

"ఇలా కుర్చీలో కూర్చోండి. ఇప్పుడే వచ్చేస్తారు"

"మళ్ళీ వస్తాన్లె. నువ్వుండమ్మా!"

* * *

"శశీ!"

"ఏమండీ కనిపించారా!"

"లేదు. సినిమాహాల్నిండి దగ్గరా చూశాను. ఆయన ఇంటికి కూడా వెళ్ళాను. ఇంట్లోనూ లేడు."

"అయ్యో! ఇప్పుడేవచ్చి వెళ్ళారండీ!" కూర్చోమని చెప్పా. మళ్ళీ వస్తానని చెప్పి వెళ్ళిపోయారు.

"ఎంతసేపయింది వెళ్ళి?"

"ఇప్పుడంటే ఇప్పుడు. రెండు నిమిషాలం."

"ఎటు వెళ్ళారు?"

"మళ్ళీ అటే వెళ్ళారు. మీ కెదురుపడే వారుగదా అనుకొన్నాను."

"కోపంతో వెళ్ళిపోయాడేమో, లేకపోతే నన్ను చూసి పలకరించకుండా ఎందుకు పోతాడు?"

"పోనీ మీరేనా చూడలేకపోయారా!"

"నాకు మతి సరిగా వుంటేగా. రాక రాక వచ్చాడు. ఇంత పరాభవం జరిగితే రేపు నన్ను డిస్మిస్ చేయమంటాడు... నువ్వు కూర్చోమని ఎందుకు చెప్పలేదు?"

"చెప్పానండి! పరాయి మనిషితో అంత కన్నా ఏం మాట్లాడను?"

"ఇలా జరిగిన విషయం చెప్ప లేక పోయావా?"

"ఆయన ఎవరో నేనెవర్నో ఎరుగకపోతే ఏం అడగను? నాకు భయం."

"సరే. నేను మళ్ళీ వెళ్ళిచూస్తాను. ఈ సారి వస్తే గట్టిగా కూర్చోమని చెప్పు."

"ఏదైనా అనుకుంటాడండీ. మీరు మరీ చాదస్తం."

"అది నిజమే. కాని నాలుగయిదుసార్లు చెప్పు కూర్చోమని."

"ఏమోనండీ? రేపు ఫలానా ఆనందరావు పెళ్ళానికి బొత్తిగా పెద్ద వినయంలేదని నాకొస్తుంది!"

* * *

"నీకవలం విగ్గించేగా! ... నే వెడుతున్నా."

"ఆనందరావింకా రాలేదమ్మా?"

"వచ్చారండి. వచ్చి మీకోసం మళ్ళీ వెళ్ళారు."

"అయ్యోపాపం! నాగురించి అతను శ్రమపడుతున్నాడు."

"మీరు వస్తే కూర్చోమని చెప్పమని చెప్పి వెళ్ళారు".

"ఎంతమాట!"

....................

"ఈ కాఫీ తీసికోండి."

"ఇంత త్వరగా ఎలా కాచావమ్మా!"

"మా ఇంట్లో ఎప్పుడూ ఫ్లాస్కులో ఉంటుందండీ!"

"మంచిది. ఈ యింటికి అద్దెంత యిస్తున్నారో?"

'పలభిరయాపాయలు! ఆ వచ్చేదంతో ఏదో కాలక్షేపం చేస్తుంటాం. ఏదో మీ దయవల్ల మావారు ఆశిస్తున్న ప్రమోషను వస్తే యీ బాధా వుండదు."

"నా దయేమిటి లేమ్మా! ఆ దేవుడి దయవల్లగా చూడాలి కాని!...అమ్మాయి! నే వెడతాను పొద్దున్నే వస్తానులే."

"వద్దు. కూర్చోండి వచ్చేస్తారు."

* * *

"శశీ!"

"వచ్చారమండీ!"

"ఆయనే నండి మీకోసం వచ్చి."

"ఎవరు? ఈయనా?"

"చిత్రం! నన్ను కాళిదాసు అంటారు. మొన్ననే ఏలూరునగర గోపన్నపాలెం అని ఓ పల్లెటూరినుంచి నన్నిక్కడికి ట్రాన్స్ఫరు చేశారండీ."

"మీరేం చేస్తున్నారు?"

"ఏదో తెలుగుపండితుణ్ణిలెండి. మీఇంటి పక్క యింట్లోనే ఉంటున్నాం. మధ్యాహ్నం వచ్చా ఇక్కడికి. ఈ ఊరువాకడ నియమాలు బొత్తిగా ఏమీ తెలియవు. మీరు మంచివారు, ఉదారులు అని విని మీతో స్నేహం చేసుకుందామని వచ్చా. పక్క పక్క ఇళ్ళు, ఇతరత్రా మనకీ మనకీ అవసరాలుంటాయి. ఏమంటారు?"

"రెండుమూడుసార్లు నాకోసం వచ్చింది మీరేనా!"

"అవునండీ! వినిటో. నాకో పని చేద్దామనుకొంటే అది చేసేదాకా నిద్ర పట్టదు. అదో తత్వం!...నాయనా! ఆనందరావ్. వస్తాను. మళ్ళీ కలుసుకుంటూవుండోయ్!"

"ఏమండీ ఇంతకీ మీ మేనేజరు కాదా ఆయన!"

"ఎవడో చాదస్తం మనిషి. నాదుంప తెంచి వదిల్పాడు."

"పాపం. ఊరంతా తిరిగివుంటారు!"

"ఏం తిరిగితేలే. ఈ శనిగాడు చేశాడివంతా!"

* * *

"ఆనందరావ్!"

"మా మేనేజరు!"

"ఎయిటి కొళ్ళండి."

"కాఫీ వుందా?"

"లేదు! కాస్తాను. నిమిషం పట్టు."

"నమస్తే సర్! రండి! కూర్చోండి!"

"ఆఁ! ఇందాక మా ఇంటికి వచ్చావుట!"

"మరేనండి, తమరితో సినిమా ప్రోగ్రాం వేసుకుందామనుకున్నారు కదండీ!"

"అరెరె! నే మాటే మర్చిపోయాను సుమా!"

**వై. యస్. యం.**